19వ వసంతంలోకి

చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 25 జులై 2025 పేజీలు : 8

## గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

- సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్



**చురకలు విలేకరి, బీర్ పూర్, జులై 24:** గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని,సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం బీర్ పూర్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్‌కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ -2లో

## మహిళా సాధికారత

# కల్పించడానికి 'మహిళా శక్తి'

- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- జగిత్యాలలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 24:** మహిళలకు సాధికారత కల్పించడానికి అన్ని జీవనోపాధి అంశాలలో వారిని బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. గురువారం జిల్లాలో మున్సిపల్ పార్క్ ఎదురుగా ఆనంద్ భవన్ టౌన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు సాధికారత కల్పించడానికి, అన్నీ జీవనోపాధి అంశాలలో మహిళలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. అదే విధంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా వివిధ రకాల కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ మాఫీ కింద 2 వేల 670 స్వశక్తి సంఘాలకు 3 కోట్ల 11 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. వడ్డీ లేని రుణాల కింద 123 సంఘాలకు 17 కోట్ల రూపాయలను, స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 25 పట్టణ మహిళా పొదుపు సంఘాలకు 17 లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 70 వేల రూపాయల ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల -2లో

## మల్లాపూర్ బాలికల గురుకులంలో

# మంత్రి అడ్లూరి ఆకస్మిక తనిఖీ



- విద్యార్థులతో సహపంక్తి భోజనం, సమస్యలపై ఆరాతీత
- భోజనం నాణ్యత పై రాజీపడేది లేదు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 24 :** ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం మల్లాపూర్ బాలికల గురుకుల పాఠశాలను గురువారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మౌలిక వసతులు మధ్యాహ్న భోజన సదుపాయం తదితర అంశాలపై ఆరాతీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విధిగా విద్యార్థులకు భోజనం అందించాలని,బోజన నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.పాఠశాలలో కొంత నీటి సమస్య ఉండటంతో ఒక బోర్ వేల్ కావాలని ఉపాధ్యాయులు కోరడంతో వెంటనే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు.వర్ష కాలం విద్యార్థులకు -2లో

## హత్యకు గురైన సల్లూరి మల్లేష్

# కుటుంబాన్ని ఆదుకుంటాం

- 4 లక్షల ప్రభుత్వ పరిహారం చెక్కు అందజేత
- రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మన్‌కుమార్




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 24:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామానికి చెందిన సల్లూరి మల్లేష్ 26 అనే షెడ్యూల్డ్ కులాలకు చెందిన యువకుడు ప్రేమవ్యవహారం విషయంలో యువతి కుటుంబీకులచేతిలో ఇటీవల హత్యకు గురికాగా గురువారం మృతుడి కుటుం బాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనా రిటీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా కలెక్టర్ సత్యప్ర సాద్ తో కలిసిపరామర్శించి, మనోధైర్యం కల్పించారు, కుటుంబానికి పెద్దదిక్కుగానున్న యువకుడు హత్యకు గురికావడం, వృద్ధ తల్లిదండ్రు లు,అనాదలుగా మారడం బాధకలిగిస్తుందని, ఏది ఏమైనా మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా నిబంధ నలకు లోబడి అన్ని విధాలుగా ఆదుకుంటామ ని మంత్రిఅడ్లూరి స్పష్టంచేశారు. హత్యకు దారితీసినసంఘటన పై చట్టపరంగా న్యాయ పరమైన విచారణతోపాటు నిందితులు ఎంతటివారైనా శిక్షపడేలా, మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ప్రభుత్వ పరంగా వచ్చిన4లక్షలపరిహారంచెక్కను మృతుని కుటుంబానికి మంత్రి అందజేశారు.గ్రామంలోవ్యవసాయ యోగ్యమైనప్రభుత్వభూమి ఉంటే కుటుంబ ఆధారం కోసం ఇచ్చే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ యువకుడిహత్య సంఘటనలోన్యాయంజరగాలంటే ప్రస్తుత -2లో

## ఈ విద్యా సంవత్సరం

# అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

- అన్ని పాఠశాలల్లో వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నాం
- జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తాం
- విద్యార్థులకు బ్యాగుల బరువు తగ్గించాలి
- విద్యాశాఖ సమీక్షలో కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్,జూలై 24 :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కావలసిన వసతులు, సదుపాయాలు కల్పిస్తున్నామని, జిల్లా యంత్రాంగం తరఫున ఎటువంటి సహకారమైన అందిస్తామని, ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలను ఆశిస్తున్నామని జిల్లా కలెక్టర్ వమేలా సత్పతి అన్నారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు వయసుకు మించిన బ్యాగుల భారం మోస్తున్నారని, గంగాధర మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న విధానం ద్వారా బ్యాగుల బరువు తగ్గించాలని సూచించారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న అన్ని గదులను ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న గదుల్లో డైనింగ్ హాల్, గ్రంథాలయం, కంప్యూటర్ గది, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ గది, సైన్స్ ప్రయోగశాల వంటివి ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, భవిత కేంద్రాలకు అదనంగా ఉన్న తరగతి గదులు కేటాయించాలని సూచించారు.జిల్లాలో విద్యా శాఖలో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల ద్వారా ప్రతి విద్యార్థి విభిన్న రంగాల్లో రాణించేలా చూడాలని తెలిపారు. స్నేహిత, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను -2లో

## భారీ వర్షాలతో జాగ్రత్తగా ఉండాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 24 :** తీవ్రమైన వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని తహసిల్దార్ ముస్త్యాల వాసంతి ఎంపీడీవో గంగాల లలిత అన్నారు. ఈ మేరకు గురువారం కమాన్ పూర్మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో గురువారం పంచాయతీ సెక్రటరీ లతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. భారీ వర్షాల దృష్ట్యా మండలం లోని ఏ గ్రామ పంచాయతీ లోనైనా లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా, ఇళ్లలోకి నీరు చేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేసారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాల్లో కి చేర్చడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించ డం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి లబ్దిదారులకు ఇసుక,మొరం సరఫరా, ఒక్కో ఇటుక రూ.5.50 ల కే ఇప్పించేలా చూడాలని తెలుపడం జరిగింది. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డు దరఖాస్తు లను వెంటనే ఇవ్వాలని సూచించ డం జరిగింది. ఈ సమావేశం లో ఇన్చార్జి ఎం పి ఓ అల్వాల మారుతి, పోలీస్ సిబ్బంది శంకర్, గ్రామ కార్యదర్శులు అంబటి శంకర్ బచ్చల ప్రసాద్, రామ్మోహన్, జంజర్ల అమల, ప్రవళిక, అమీనా భాను, మొల్మూరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**మొదటి పేజీ తరువాయి...**చేయాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లాపూర్ బాలికల గురుకులంలో
# మంత్రి అడ్లూరి ఆకస్మిక తనిఖీ

**మొదటి పేజీ తరువాయి...**సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నం దున 15 రోజులకు ఒకసారి జిల్లా వైద్య బృందంతో కలసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు.డైనింగ్ హాల్ చిన్న  గా ఉందని మంత్రి దృష్టికి తేగా వీలైనంత త్వరగా అట్టి సమస్య ను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు, అధికారులు మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## ఈ విద్యా సంవత్సరం
# అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

**మొదటి పేజీ తరువాయి...** నియమించాలని, ఇంగ్లీష్ క్లబ్ ప్రతి స్కూల్లోనూ అమలు చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలను సందర్శించి ల్యాబ్ తీరు పరిశీలించాలని జిల్లా సైన్స్ అధికారిని ఆదేశించారు. పాఠశాలలో విటమిన్ గార్డెన్ లపై దృష్టి పెట్టాలని అన్నారు. తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేస్తూ పిల్లల ప్రగతిని వారికి తెలియజేయాలని, బుధవారం బోధన కార్యక్రమం ద్వారా విద్యార్థులను చదివించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఓపెన్ స్కూళ్లలో అడ్మిషన్లు పెంచాలని సూచించారు. ముఖ గుర్తింపు హాజరు శాతం పెంచాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కురి శ్రీనివాస్, ఆంజనేయులు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు



**చురకలు విలేఖరి తిమ్మాపూర్ జూలై 24 :** ఎరువుల దుకాణాదారులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులో గల సి.ఎస్.సి, వి.ఎల్. ఈ, శ్రీరామ ఫెర్టిలైజర్ దుకాణాలలో కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎరువుల నిల్వలు, కొనుగోళ్ల రిజిస్టర్ ను పరిశీలించారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించారు.    ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్సిడీ ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ మార్కెట్టుకు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. దుకాణదారులు ఏ రైతుకు ఎంత పరిమాణంలో ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. ఎరువులు, విత్తనాల స్టాక్ బోర్డును ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్  డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు నిరంతరం ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువులను ఎక్కువగా వాడడం వల్ల నేల స్వభావం దెబ్బతింటుందని, ఈ విషయాల పట్ల రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తూ తక్కువ పరిమాణంలో ఎరువులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఉన్నారు.

# కరీంనగర్, వీణవంక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 24:** కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం గురువారం వీణవంక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భం గా జమ్మికుంట రూరల్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మీనారాయణ, వీణవంక పోలీస్ స్టేషన్ ఎస్సై ఆవుల తిరుపతి కమీషనర్‌కు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. కమీషనర్ సాయుధ దళ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అంతేకాకుండా వీణవంక మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల లోని 6 నుండి 10వ తరగతి వరకు గల దాదాపు 40 మంది విద్యార్థులకు పోలీసు తరుపున  గొడుగులను అందజే శారు.కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్‌లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందు పరచాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మండల పరిధిలోని రద్దీ ప్రాంతాలు మరియు ముఖ్యమైన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన (10) సీసీ కెమెరాలను పోలీసుస్టేషన్ లో పోలీసు కమీషనర్ ప్రారంభించారు. వాటి ఏర్పాటుకు కృషి చేసినందుకు ఎస్సై ఆవుల తిరుపతిని అభినందిం చారు. తెలంగాణ పోలీసులు వినియోగిం చే సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్ల జారీ, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశిం చారు. ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలిం చి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీ సింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశిం చారు. వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో ని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్-సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామాల వారీగా  పోలీస్ అధికారులను కేటాయిం చాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకో వాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజా యితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పని సరని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిం చాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీలో రికార్డుల మెయింటనెన్స్ , పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగుందని ఎస్సై ఆవుల తిరుపతి మరియు అతని సిబ్బందిని పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినం దించారు. ఈ కార్యక్రమంలో జమ్మి కుంట రూరల్ ఇన్స్పెక్టర్ కె.లక్ష్మినారా యణ, ఎస్సై తిరుపతి లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సాధికారత
# కల్పించడానికి 'మహిళా శక్తి'

**మొదటి పేజీ తరువాయి...**అందిస్తున్నామన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా జగిత్యాల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతుల ఏర్పాటులో మహిళలను భాగస్వామ్యం చేస్తూ వారికి పనులను కేటాయించడం జరిగింది. 138 ప్రభుత్వ స్కూళ్ళలో 2 కోట్ల 53 లక్షల నిధులతో మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి 3 కొత్త బస్సులు బీర్ పూర్, సారంగాపూర్, రాయికల్ కు మంజూరు అయినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మహిళ సభ్యురాలికి ప్రమాద బీమా, లోన్ బీమా కల్పించామని, ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే కుటుంబ సభ్యులకు 10 లక్షల పరిహారం అందుతుందని, సహజ మరణం పొందితే ఆ సభ్యురాలు పేరిట ఉన్న రుణం గరిష్టంగా 2 లక్షల వరకు మాఫీ అవుతుందన్నారు.  ఏకరూప దుస్తులు కుట్టడం ద్వారా జిల్లాలో 134 మహిళలకు నూతన కుటీర వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేశామని దీని ద్వారా వీరు 7 లక్షల 94 వేల రూపాయల ఆదాయం పొందినట్లు తెలిపారు. జిల్లాలోని మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు పెట్టామన్నారు. జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద వెయ్యి మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామని, అదే విధంగా జగిత్యాల మండలం చల్ గల్ గ్రామంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. డిఆర్డిఓ రఘువరన్, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బయటపడుతున్న స్మార్ట్ సిటీ నాణ్యత వైఫల్యాలు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జులై 24 :**ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న నగరంలోని 30వ డివిజన్ మారుతి నగర్ కు చెందిన పలు ప్రాంతాలను నేడు  డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతి గోపి కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యాడ వేణు తో పాటు పలువురు యువకులతో కలిసి సందర్శించడం జరిగింది, డివిజన్ ప్రజలు చెప్పిన పలు రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను టెలిఫోన్ ద్వారా సంబంధిత డివిజన్ వార్డ్ ఆఫీసర్ మరియు మున్సిపల్ జవాన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా దొంతి గోపి మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి పనుల పేరుతో బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఉమ్మడిగా చేపట్టిన నాణ్యతలేని స్మార్ట్ సిటీ పనుల వైఫల్యాలు నేడు నగర ప్రజలకు నరకం చూపిస్తున్నాయన్నారు.

# బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషిచేయ్యాలి

**-ఇబ్రహింపట్నం బిజెపి మండల అధ్యక్షుడు బాయి లింగరెడ్డి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (24) :** బిజెపి అభ్యర్థుల గెలుపు కు కృషిచేయ్యలని భారత జనతా పార్టీ ఇబ్రహింపట్నం మండల అధ్యక్షుడు బాయి లింగరెడ్డి అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికలు ఎంపిటిసి, జడ్పిటిసి అభ్యర్థుల ఎన్నికకోసం సమావేశం మండల కార్యశాల ఇబ్రహీంపట్నం మండల బిజెపి అధ్యక్షులు బాయి లింగ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా ఇబ్రహీంపట్నం మండల బిజెపి ఇంచార్జి డాక్టర్ వెంకట్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మండల ప్రభారీ ధోనికెలా నవీన్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ధర్మం వైపు మొగ్గు చూపుతుందని,నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్రామాల్లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం నుండి ఇస్తున్నారు అని, బిజెపి లో కుటుంబ పాలన లేదని, స్థానిక ఎన్నికలలో విజయం సాధించే దిశగా కార్యకర్తలు పని చేయాలని, దేశంలో ప్రతి పౌరుడు దేశాభివృద్ధికై పాటుపడాలని,దేశంలో ప్రతి పౌరుడి ఎదుగు దలే బిజెపి లక్ష్యమని, అది మనం నమ్మిన సనాతన ధర్మం తోనే సాధ్యమౌతుందని, మరియు త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు బిజెపి కే పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని, నేటి నుండి బిజెపి ప్రతి కార్యకర్త ఒక ఆయుధం గా మారి స్థానిక ఎన్నికల్లో బీజేపి అభ్యర్థి గెలుపు కు కృషి చేయ్యలన్నారు, రానున్న ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంపీటీసీ, మరియు జెడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండలం ప్రధాన కార్యదర్శులు సుంచు రణధీర్, పంతంగి వెంకటేష్ యాదవ్, జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్,కోటగిరి వెంకటస్వామి, మాలేపు శ్రీనివాస్,మండల నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జ్, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి,మేడిపల్లి, జూలై, 24 :** రాష్ట్ర ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా ప్రసిద్ధి చేసిన 'తారక'మంత్రం.. ఘనం గా జనహృదయ నేత కేటీఆర్ ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. తెలంగాణ రాజకీయాల్లో మాజీ మంత్రి కేటీఆర్ ఓ ప్రత్యేక స్థానమని, మలిదశ ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిన అసలుసిసలు తెలంగాణ వాది ఐటీ పురపాలక మాజీ మంత్రి కేటీఆర్ అని బంగారు దీపక్ అన్నారు.ఈ సందర్భం గా బిఆర్ఎస్ నాయకులు దీపక్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనేందుకు అమెరికాలో చేస్తున్న ఉద్యోగాన్ని సైతం వదిలి 2004 నుంచి పరోక్ష రాజకీయాల్లోకి వచ్చారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ మడమతిప్పని పోరాటం చేశారని తెలిపారు.2018లో బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి పార్టీని ప్రజలకు చేరువ చేయడంతోపాటు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొంటూ ముందుకుసాగుతున్నారనీ తెలిపారులి. ప్రతి ఏటా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుగు తాయని నిరుపేదల అభ్యున్నతి కోసం వెచ్చించాలని కార్యకర్తలకు తరుచూ చెబుతూ మరోసారి తన గొప్ప మనసు ను చాటుకున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో.బంగారు దీపక్ కాటిపెల్లి మల్లారెడ్డి.సుధావేణి గంగాధర్. కాటిపల్లి మహేష్. గుడిసెల రాజు. గుడిసెల గంగాధర్. సిపిరిశెట్టి రాజన్న. గాజుల కొండయ్య. కానుగంటి రాజేశం. కొంక గంగాధర్. పోతరాజు శ్రీనివాస్. సురుకంటి భూమన్న. పంచాయతీ మల్లయ్య. తాటిపల్లి చిన్న రామన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం జి.పి.లో రికార్డుల తనిఖీ

**-బయట పడ్డ మరింత దుర్వినియోగం - అక్రమాలు**



**బుగ్గారం / జగిత్యాల జిల్లా జూలై, 24 :** జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం రికార్డుల తనిఖీ జరిగింది. ఈ తనిఖీల్లో మరింత దుర్వినియోగంతో పాటు అనేక అక్రమాలు బయట పడ్డాయని పిర్యాదు దారుడైన విడిసి వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి తెలిపారు.ఈ సందర్భం గా ఆయనతో పాటు రికార్డుల పరిశీల కులు బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట విలేఖరులతో మాట్లాడారు.ఈ తనిఖీల్లో బయట పడ్డ దుర్వినియోగాన్ని,అక్రమాలను, అధికారుల,పాలకుల తప్పిదాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఇకనైనా అధికారులు సక్రమంగా స్పందించి చర్యలు చేపట్టక పోతే న్యాయస్థానాల దృష్టికి కూడా తీసుకెళ్ళి తగు న్యాయ పోరాటం చేస్తామన్నారు.ప్రజలు,యువకులు, విద్యావంతులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు.గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా అవినీతి, అక్రమాలు జరిగినా సమాచారం ఇవ్వాలని వారు కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి తగు న్యాయం కోసం చట్ట బద్దంగా పోరాటం చేస్తామన్నారు.ఈ రికార్డుల తనిఖీలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (స్వచ్ఛంద సంస్థ) జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పం చిన్నా రెడ్డి, జిల్లా కార్యదర్శి పల్లికొండ అనిల్, రిటైర్డ్ టీచర్ చెట్ పల్లి రాజమల్లయ్య, విడిసి కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జులై 24 :** మండల కేంద్రంలోని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను గురు వారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లం రమేష్, మాజీ జడ్పీటీసీ జలంధర్ల ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి సంబురాలు నిర్వహించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక ఐటి పరిశ్ర మలను రాష్ట్రానికి తీసుకు రావడంలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని కొని యాడారు.ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ మాధవ రావు,పార్టీ మండల నాయకులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంపెల్లి హన్మండ్లు, ఆవుల సత్యం,గంగారెడ్డి,అలిశెట్టి రవి,రమేష్, లింగారెడ్డి,కిషన్,అవారీ చందు, కొమురయ్య, బోయపోతూ గంగా రాజం,భూమయ్య పాల్గొన్నారు.

## షార్ట్ ఫిలిం డైరెక్టర్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, జూలై 24 :** పట్టణంకి చెందినలోకల్ టాలెంట్ మెట్ పల్లి బ్యానర్ పై నిర్మించిన బెట్టింగ్ ఒక యువత కథ షార్ట్ ఫిలిం యూట్యూబ్లో ప్రజాద రణ పొందుతున్న శుభసందర్భంగా బెట్టింగ్ ఓ యువత కథ షార్ట్ ఫిలిం డైరెక్టర్ చౌదరి శివకుమార్‌ను మెట్ పల్లి పెయింటర్స్& పి ఓ పీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏశమేని గణేష్ సంఘం సభ్యులతో కలిసి శాలువకప్పి సన్మానం చేశారు.తమ తోటి పెయింటర్ సోదరుడు చౌదరి శివకుమార్ తీసిన సినిమా సక్సెస్ అయినందుకు సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా దర్శకుడు శివ చౌదరి మాట్లాడుతూ బెట్టింగ్ ఓ యువత కథ యూట్యూబ్ లో విడుదల చేసిన వెంటనే అత్యధిక ప్రజాదరణ పొందుతుందని అన్నారు. ఓ సందేశాత్మక చిత్రాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని తెలియజేశారు. చిత్రంలో నటించి,తోడ్పాటు అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఏశమేని గణేష్,ఉపాధ్యక్షుడు పొన్నాల ఎల్లేష్, ప్రధాన కార్యదర్శి బిజినపల్లి మనోహర్, రైటర్ అంకమల్ల మహేష్, కార్యదర్శి కాతా వినయ్,జనగాం నరసింహులు, జనగాం సంపత్,మారంపల్లి రాజశేఖర్, సేలార్ ఖాన్,రాజయ్య,అబ్దుల్ వహీద్,అల్లాడి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రం నిర్వాహకుల ఎంపికకు జులై 31న వ్రాత పరీక్ష

**చురకలు, విలేఖరి,వెల్గటూర్,జులై 24 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పరావుపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రం నిర్వాహనకు ధరఖాస్తులుచేసుకున్న అర్హులైన అభ్యర్థులకు జులై 31న, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాత పరీక్ష నిర్వహించనున్నట్లు,వెల్గటూర్ మండల తహశీల్దార్ శేఖర్ తెలిపారు.జగిత్యాల జిల్లా 7 మండలాల్లో నూతన మీసేవ కేంద్రాలు మంజూరు కాగా 180 మంది దరఖాస్తులు చేసుకోగా 6 ధరఖాస్తులు తిర స్కరించబడినట్లు 174 మంది అర్హులైన అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహిస్తు న్నట్లు దీనిలో ప్రతిభ కనబరిచినవారినిమీసేవ కేంద్రం నిర్వాహకులుగా ఎంపిక చేయనున్నారు.ఈ పరీక్ష కలెక్టర్ ఐడిఓసి బిల్డింగ్ మీటింగ్‌హాల్‌లో ఉదయం 11.30 నుండి 12.30 వరకు నిర్వహించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 24 :** విద్యుత్ శాఖ సిబ్బంది ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ ఎస్ఈ సుదర్శనం అన్నారు. గురువారం జగిత్యాల టౌన్, రూరల్ మరియు ధర్మపురి సబ్ డివిజన్ల విద్యుత్ సిబ్బందితో జగిత్యాలలోని వికెబి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమీక్ష సమావేశానికి జగిత్యాల జిల్లా సూపరింటెండ్ ఇంజనీర్ బి. సుదర్శనం హాజరయ్యారు.ఈ సందర్భంగా జగిత్యాల టౌన్, రూరల్, ధర్మపురి సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ సిబ్బందితో విద్యుత్ ప్రమాదాల నివారణ విద్యుత్ భద్రత ప్రమాణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క ఉద్యోగిని ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న జాగ్రత్తలు గూర్చి వారిచే సమాధానాలు అడిగి సమీక్షించారు. అధికారులు, సిబ్బందితో ప్రమాద నివారణ పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధుల్లో ఎటువంటి విద్యుత్ ప్రమాదాల జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆదేశించారు. విద్యుత్ సిబ్బంది ఫీల్డ్ లో పనిచేసేటప్పుడు సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోకుంటే 3000 రూపాయలు పెనాల్టీ వేయడం జరుగుతుం దన్నారు.ఈ సమావేశంలో డిఈ టెక్నికల్ సేఫ్టీ ఆఫీసర్ గంగారాం,జగిత్యాల డి ఈ రాజిరెడ్డి,ఏ.డీ.ఈలు,ఏ.ఈలు,ఏఏఓలు,సబ్ ఇంజనీర్లు,ఓ.ఎం ఆపరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అలుపెరుగని కలం శ్రామికుడు...జర్నలిస్టుల ఆపద్బాంధవుడు...

**-ఎందరో జర్నలిస్టులకు ఆదర్శంగా నిలుస్తున్న లాయక్ పాషా**
**-సుదీర్ఘకాలంగా జర్నలిజం ప్రయాణం**
**-జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి,హక్కుల సాధనకై పోరాటం**
**-తెలంగాణ ఉద్యమ నేతగా జాతీయ స్థాయిలో గుర్తింపు**
**-జిల్లాలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు**
**-జర్నలిస్టులకు అండగా నిలుస్తూ సామాజిక సేవలు**
**-నేడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సయ్యద్ లాయక్ పాషా జన్మదినం**

**చురకలు విలేఖరి, రాజన్న సిరిసిల్ల,జూలై 24 :** అలుపెరుగని కలం శ్రామికుడు,జర్నలిస్టుల ఆపద్బాంధవుడు మీడియా విలువలు కాపాడుతూ నిత్య, నిరంతరం జర్నలిస్టులకు అండగా నిలుస్తున్న టీయూడబ్ల్యూజే 143 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా జన్మదిన వేడుకలు వేములవాడ పట్టణంలో శుక్రవారం ఘనంగా జరగనున్నాయి.ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజు వేడుకలను అట్టహాసంగా నిర్వహిం చేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జర్నలిస్టులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ముందుగా పట్టణంలోని పలు ప్రాంతాలలో మొక్కలు నాటి, రోగులకు పండ్ల పంపిణీ చేసి పలు కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం లాయక్ పాషా జన్మదిన వేడుకలు ప్రారంభించనున్నారు . సుదీర్ఘ కాలంగా ప్రింట్ మీడియా రంగంలో పనిచేస్తున్న లాయక్ పాషా సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలు, అన్యాయాలపై గళం విప్పాలనే గొప్ప సంకల్పంతో జర్నలిస్టుగా తమ ప్రస్థానం దాదాపు 27 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని ఇంకా కొనసాగిస్తున్నారు. 1998లో తన ప్రస్థానాన్ని మొదలు



పెట్టి ప్రజాశక్తి, ప్రజాతంత్ర జిల్లా స్టాఫ్ గా, ప్రస్తుతం ఆంధ్రప్రభ దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ గా కొనసాగుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ మన్ననలు పొందారు.2000 సంవత్సరంలో వేములవాడ జర్నలిస్ట్ యూనియన్ లో అడుగుపెట్టి ప్రెస్ క్లబ్ బలోపేతానికి కార్యాచరణ రూపొందించారు.ప్రెస్ క్లబ్ కు ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల్లో ప్రెస్ క్లబ్ సభ్యులు లాయక్ పాషాను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.అంతేకాకుండా వేములవాడ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించిన లాయక్ పాషా 2009 నుండి 2014 వరకు అధ్యక్షుడిగా పనిచేసిన గొప్ప అనుభవం ఉంది.అంతకుముందు ప్రెస్ క్లబ్ కోశాధికారి,ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులు,జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జిగా యూనియన్‌లో చురుకైన పాత్రను పోషించారు.

**ఉత్తమ జర్నలిస్టుగా**

జర్నలిస్టుగా 27 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో గ్రామీణ ఉత్తమ జర్నలిస్టుగా,ఆంధ్రప్రభ ఉత్తమ జర్నలిస్ట్, ప్రజాశక్తి ప్రజాతంత్ర పత్రికలలో ప్రత్యేక కథనాలు అందించి పలు అవార్డులు అందుకున్నారు.జర్నలిస్టుల సంఘం బలోపేతానికి ఎనలేని కృషిచేసి ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా జర్నలిస్టు సమస్యలపై జాతీయ స్థాయిలో పోరాటం చేశారు.

**తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర**

మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో వేములవాడ నడిబొడ్డున తోటి జర్నలిస్టులతో కలిసి తెలంగాణ నినాదాన్ని గట్టిగా నినదించిన కలం యోధుడు లాయక్ పాషా.జర్నలిస్ట్ సంఘం సీనియర్ నేత మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణచే తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం జెండాను ఎగరవేశారు.ఆ తరుణంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నో పదవులు పొంది తెలంగాణ ఉద్యమానికి లాయక్ పాషా ఊపిరి పోశారు.అల్లం నారాయణ మల్లెపల్లి లక్ష్మయ్య,క్రాంతి కుమార్, పల్లె రవికుమార్, రమణన్న అడుగులో అడుగేసి,భుజం భుజం కలిపి తెలంగాణ ఉద్యమంలో సకల జనభేరి,సకల జనుల సమ్మె ,సాగరహారం,చలో ఢిల్లీ,మాక్ అసెంబ్లీ లతోపాటు ఎన్నో ధర్నాలు, రాస్తారోకోల్లా పాల్గొని లాఠీ దెబ్బలకు గురైన ఘటనలు కో కొల్లలు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఢిల్లీలో జరిగిన చలో ఢిల్లీ కార్యక్రమానికి వేములవాడ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులను తరలించి ఢిల్లీలోని గల్లీలలో తమ ఉద్యమ పట్టును నిరూపించుకున్నారు.హైదరాబాద్ పట్టణంలో జరిగిన తెలంగాణ ఉద్యమ సభల పోరాటాలకు కూడా పెద్ద సంఖ్యలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నుండి జర్నలిస్టులను తీసుకెళ్లి తెలంగాణ సాధనలో తనదైన పాత్రను పోషించారు.అటు ఉద్యమ నాయకునిగా పనిచేస్తూనే వేములవాడ జర్నలిస్టుల సంఘానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేసిన ఘనత ఆయనది.

**సంఘ బలోపేతానికి కృషి**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో టియుడబ్ల్యూజే 143 సంఘ నేత, మాజీ ప్రెస్ ప్రెస్ అకాడమీ అధ్యక్షులు అల్లం నారాయణచే నడుస్తున్న సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంఘ బలోపేతానికి కృషి చేసి జిల్లాలోనే ఎంతోమంది జర్నలిస్టులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున యూనియన్ సభ్యత్వం చేయించడంలో కీలక పాత్ర పోషించారు.ప్రస్తుతం వివిధ సంఘాలతో పోల్చుకుంటే 143లో పెద్ద మొత్తంలో జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోవడంతో రాష్ట్రస్థాయిలో లాయక్ పాషాకు మంచి పేరు వచ్చింది.

**జర్నలిస్టుల సంక్షేమానికి కృషి**

వేములవాడలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో యూనియన్ రాష్ట్ర స్థాయి సమావేశాలను నిర్వహించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం,వారి సంక్షేమం కోసం ఆనాటి నుండి నేటి వరకు సేవలు అందిస్తూనే ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు బాసటగా నిలుస్తూ ప్రభుత్వ పరంగా ఆదుకోవడంలో లాయక్ పాషా ముందుండి పెద్దన్న లాగా వ్యవహరిస్తున్నారు.వారి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ద్వారా నగదును అందించడంతోపాటు వారి కుటుంబ సభ్యులకు పెన్షన్ అందించడంలో కృషి చేస్తున్నారు.గతంలో మరణించిన ఎందరో జర్నలిస్టుల కుటుంబాలకు నెల నెల పెన్షన్ అందేలా ప్రభుత్వం తరుపున సహాయసహకారాలు అందించారు.దశాబ్దకాలంగా పెండింగ్ లో ఉన్న నివేశన స్థలాల సమస్యలను ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఎంతో మంది జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇప్పించడంలో లాయక్ పాషా కీలక పాత్ర పోషించారు.మరి ముఖ్యంగా విలేకరులందరు సమానమే అన్న భావనను ప్రస్తావిస్తూ చిన్నా పెద్ద తేడా లేకుండా కలిసికట్టుగా జర్నలిస్టుల సంక్షేమం కోసమే పోరాటం చేస్తున్న వ్యక్తిగా విశేష మన్ననలు పొందుతున్నారు.అలాగే జర్నలిస్టులకు ఎవరికైనా ఆరోగ్య సమస్యలు వచ్చినా వెంటనే స్పందిస్తూ వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారు. అంతేకాకుండా. గతంలో కూడా కరోనా వైరస్ తో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు 1లక్ష రూపాయలు వారి కుటుంబాలకు అందించి ముఖ్య పాత్ర వహించారు. గతంలో కూడా విపత్కర సమయంలో జర్నలిస్టులు ప్రభుత్వానికి అందిస్తున్న సేవలను గుర్తించి గతంలో ఎందరో కలెక్టర్లు, అధికారులచే లాయక్ పాషా మన్ననలు పొందడమే కాకుండా, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ప్రతి సంవత్సరం తన జన్మదిన సందర్భంగా ఎంతోమంది రోగులకు రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడి వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. మీడియా విలువల కోసం నిక్కచ్చిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతున్న జర్నలిస్ట్ సయ్యద్ లాయక్ పాషా ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని తోటి జర్నలిస్టులు,బంధువులు, శ్రేయోభిలాషులు కోరుకుంటున్నారు.

# విద్యార్థులకు సైకిల్ పంపిణీ

**-బిజెపి మండలం అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్**

**చురకలు విలేఖరి వీణవంక జులై 24 :** మోదీ కానుకగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎల్బాక, గంగారం,బేతిగల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ మాట్లాడారు.కరీంనగర్ పార్లమెంటు పరిధిలోనీప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదువుతున్న దాదాపు 20వేల విద్యార్థిని విద్యార్థులందరికీ కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సైకిళ్లను అందించడం గొప్ప విషయమన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహా రాజు,గొట్టుముక్కల సంపత్ రావు,సిలివేరు గణపతి, మడికొండ వెంకటేష్, బాపన్న,మధునయ్య, పోలు ఓదెలు, దేవేందర్ రెడ్డి, రాజారామ్, బూత్ అధ్యక్షులు సందీప్. శ్రీకాంత్ రెడ్డి, ఐలయ్య, శ్రీకాంత్,రాజేశ్వర్ రావు, మల్లేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్‌కు వినతి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 24 :** ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ కమాన్ పూర్ మండల తహసిల్దార్ ముస్త్యాల వాసంతికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ గురువారం వినతి పత్రం అందజేశారు.ముఖ్యంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కోరుతూ ముఖ్యంగా అన్ని క్యాడర్ల బదిలీలు మరియు పదోన్నతుల షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. స్కూల్ అసిస్టెంట్ పిఎస్ హెచ్‌ఎం ఖాళీలను పదోన్నతుల ద్వారా అర్తిచేయాలని జీవో నెంబర్ 25 ను సవరించాలని ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని వివిధ రకాల డిమాండ్లను అందులో పేర్కొన్నారు.అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రిటైర్డ్ ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని స్పష్టం చేశారు.ఖాళీగా ఉన్న భర్తీలను వెంటనే నియమించాలని సూచించారు.యూపీఎస్సీ స్టీరింగ్ కమిటీ నాయకులు సదయ్య కే రాజు వి మల్లేశ్వరరావు జి రమేష్ ఎస్ రంగయ్య శంకర్ భరత్ కుమార్ పాల్గొన్నారు.

# జాతరల టూర్ ప్యాకేజీని సద్వినియోగం చేసుకోండి

**-మంథని ఆర్టీసీ డిఎం శ్రవణ్ కుమార్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 24 :** మంథని డిపో నుండి నిర్ణయించిన ప్రాంతాలకు టూర్ ప్యాకేజీని సద్వినియోగం చేసుకోవాలని టి ఎస్ ఆర్ టి సి మంథని డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్ కోరారు.టీఎస్ ఆర్టీసీ ఎం.డి ఆదేశాను సారంగా మంథని డిపో నుండి టూర్ ప్యాకేజీ తయారు చేయబడినది. అందులో భాగంగా మంథని ఆర్టీసీ డిపో నుండి మేడారం సమ్మక్క సారక్క టెంపుల్ మల్లూరు లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ లక్నవరం రామప్ప దర్శనానికి సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.అట్టి బస్సు ఈనెల 27న ఉదయం 6 గంటలకు మంథని నుండి బయలుదేరి మేడారం దర్శనం చేరుకొని అక్కడ దర్శనానంతరం మల్లూరు లక్ష్మీనరసింహస్వామి బయలుదేరుతుందని తెలిపారు.అక్కడి నుండి నేరుగా లక్నవరం,రామప్ప టెంపుల్ దర్శించుకుని అదే రోజు రాత్రి8 గంటల వరకు మంథనికి బస్సు చేరుకుంటుందని పేర్కొన్నారు.ఇట్టి ప్రయాణానికి గాను బస్ చార్జీలు పెద్దలకు రూ.800,పిల్లలకు రూ.500గా నిర్ణయించినట్లు డిపో మేనేజర్ శ్రవణ్ పేర్కొన్నారు.కావున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసు కోగలరని తెలియ జేయడమైనది.బస్సు బుకింగ్ వివరాల కొరకు 9959225923, 9948671514 నెంబర్ లో సంప్రదించగలరు.(టికెట్స్ బుకింగ్ కొరకు phone pay, google pay సౌకర్యం కూడా ఉంది) అని పేర్కొన్నారు.ఈ ప్యాకేజీని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రక్తదానం చేసిన ఇద్దరు యువకులు





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 24 :** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన పావని కి రెండు యూనిట్స్ ప్యాకెట్స్ రక్త కణాల రక్తం అవసరం ఉండగా వెంటనే స్పందించి గోరిటపల్లి శ్రీకాంత్, ముద్రకొల సంతోష్ కుమార్ లు రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.సంతోష్, గోరింటపల్లి శ్రీకాంత్ వీళ్ళిద్దరిని ఆపద సమయంలో ఆదుకొని రక్తదానం చేసినందుకు పావని భర్త జీవన్ ధన్యవాదాలు తెలిపారు.

# సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా

**-శాంతి భద్రతలకు విఘాతం కలిగించేల సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే జైలు శిక్షలు తప్పవు**

**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 24 :** సామాజిక మాధ్యమాల్లో మతవిద్వేషాలు రెచ్చగొట్టేల,ఒక వర్గాన్ని, పార్టీని టార్గెట్ గా చేసుకొని పోస్టులు పెట్టె వారిపై,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై,వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేసే వారిపై,ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా పోస్టులు పెట్టె వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. సామాజికమధ్యమల్లో(ట్విటర్,ఫేస్‌బుక్,ఎ ాట్సాప్,ఇతర సోషల్ మీడియా..)వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసు కోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని,సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా ట్రాకింగ్ విభాగం(“SOCIAL MEDIA TRACKING CELL”)ప్రతి పోస్టును నిశితంగా పరిశీలించడం జరుగుతుం దని,జిల్లాలో సోషల్ మీడియా విభాగం ద్వారా సోషల్ మీడియా పోస్టులపై 24ఐ7 నిరంతరం పోలీస్ నిఘా ఉంటుందని ఈసందర్భంగా హెచ్చరిం చారు.సామాజిక మధ్యమల్లో మత విద్వేషాలు,ఒక వర్గాన్ని,పార్టీని టార్గెట్ గా,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులపై,వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేసే వారి సమాచారం సోషల్ మీడియా ట్రాకింగ్ సెల్ 8712537826 నంబర్‌కి మెసేజ్ రూపంలో పంపగలరు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**-ఊరూరా కేసీఆర్ కిట్‌ల పంపిణీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 24 :** బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ జన్మదిన వేడుకలను సిరివిల్లలోని తెలంగాణ భవన్ లో జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తోట అగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కేటీఆర్ జన్మదినం ను పురస్కరించుకొని మొక్కలు నాటారు.కేటీఆర్ స్వయంగా జిల్లాలోని బాలింతలకు,చిన్నారులకు ఉపయోగ పడే కేసీఆర్ కిట్లను రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట అగయ్య పంపిణీ చేశారు. అలాగే సిరిసిల్ల నియోజక వర్గంలోనీ అన్ని గ్రామాలకు కేటీఆర్ స్వయంగా అందించిన కేసీఆర్ కిట్లను ఆయా గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు చీటి నరసింగరావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందాం చక్రపాణి,మున్సిపల్ మాజీ చైర్మన్ జిందం కళా చక్రపాణి, నాయకులు కుంభలా మల్లారెడ్డి,బొల్లి రామ్మోహన్,అగ్గి రాములు,మ్యాన రవి,సత్తర్,మాజీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ వివిధ మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు ,గ్రామాలలోని బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన మాజీ జడ్పీటీసీలు,ఎంపీటీసీ లు,సర్పంచులు, ఏ ఏం సి చైర్మెన్ లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి అండగా నిలిచిన డీఎస్పీ కిషోర్ కుమార్

**- రూ.30వేల ఫీజు మాఫీ చేయించిన డీఎస్పీ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 24 :** నిరుపేద విద్యార్థికి డీఎస్పీ ఎదుల కిషోర్ అండగా నిలిచారు. హనుమకొండ జిల్లా కాజీపేట్ విష్ణుపురి కి చెందిన తూముల ఆదిత్య రామ్ అనే పేద విద్యార్థికి ఈ విద్యా సంవత్సరం 9వ తరగతి చదువు తున్నాడు.అతనికి బట్టుపల్లి కేంద్రీయ విద్యాలయంలో తొమ్మిదవ తరగతిలో సీటు వచ్చింది. ఇతను ప్రైవేట్ పాఠశాలలో 8వ తరగతి వరకు విద్యను అభ్యసించాడు. 9వ తరగతి టిసి అవసరం ఉండగా,సదరు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం తమకు 30 వేల రూపాయల ఫీజు డ్యూ ఉన్నాడని, ఫీజు చెల్లిస్తేనే టీసీ ఇస్తామని చెప్పడం తో సదరు విద్యార్థి తల్లిదండ్రులు డీఎస్పీ ఎదుల కిషోర్‌ను ఆశ్రయించి విషయాన్ని వివరించారు. సకాలంలో టీసీ ఇస్తనే కేంద్రీయ విద్యాలయంలో తమ బాబుకి అడ్మిషన్ ఉంటుందని, లేకపోతే తొలగిస్తారని డీఎస్పీకి తెలిపారు.దీంతో వెంటనే స్పందించిన డీఎస్పీ ఎదుల కిషోర్ పపాఠశాల యాజమాన్యంకు ఫోన్ చేసి 30 రూపాయల ఫీజును మాఫీ చేయించి,టిసి ఇప్పించారు.దీంతో ఆ విద్యార్థిని తల్లిదండ్రులు కెవిలో చేర్పించారు. పేద విద్యార్థి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసిన డీఎస్పీ ఎదుల కిషోర్ కుమార్‌కు ఈ సందర్భం గా విద్యార్థి, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

### అల్గునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను

# ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్,జూలై 24 :** అలుగునూర్ లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. అన్ని తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలలో కంప్యూటర్లను, పలు డిజిటల్ వస్తువులను నిరుపయోగంగా ఉంచడం పట్ల పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని సౌకర్యాలను, వసతులను ప్రభుత్వం కల్పిస్తోందని, జిల్లా యంత్రాంగం తరపున కూడా వీలైనంత సహకారం అందిస్తున్నామని అన్నారు. అయినప్పటికీ నిర్వహణ సరిగా లేకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.పాఠశాలలోని అన్ని గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. గ్రంథాలయానికి, కంప్యూటర్, డైనింగ్ హాల్, ల్యాబ్ వంటి వాటికి వేరువేరుగా గదులను ఉపయోగించుకోవాలని సూచించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, భవిత సెంటర్ లను ఖాళీగా ఉన్న గదుల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించేలా చూడాలని, క్రమశిక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక జులై 24 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ..కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవాలని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పతంలో నడవడానికి కేటీఆర్ కృషి ఎంతో ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ వాల బాలకిషన్ రావు, మాజీ ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, మాజీ ఫాక్స్ చైర్మన్ సాధవరెడ్డి, ఫాక్స్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్, మాజీ సర్పంచులు అడిగొప్పుల సత్యనారాయణ, నర్సయ్య, పొదిల రమేష్, జితేందర్ రెడ్డి, భూమయ్య, సుధాకర్, దాసారపు శ్రీనివాస్,నీల పున్నం చందర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల యూనియన్ అధ్యక్షుడు సంతోష్ కుమార్



**చురకలు విలేకరి చిగురుమామిడి జులై 24 :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,చిగురుమామిడి మండల ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగినటువంటి మీటింగ్ లో అందరి సభ్యుల ఆధ్వర్యంలో నూతన అధ్యక్ష,ఉపాధ్యక్ష,ప్రధాన కర్యదర్శి,కోశాధికారిలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. చిగురుమామిడి మండలం ఫోటోగ్రాఫర్ల యూనియన్ అధ్యక్షులు కూన సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఫోటో చిగురుమామిడి మండల. గ్రామాల్లోని ఫోటో స్టూడియో యజమానులు, అవుట్ డోర్ ఫోటోగ్రాఫర్లు, విడియో గ్రాపర్లు నామీద నమ్మకంతో నన్ను చిగురుమామిడి మండల ఫోటోగ్రాఫర్ల యూనియన్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతా తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఫోటోగ్రాఫర్లకు అందుబాటులో ఉండి, ఏ సమస్య వచ్చినా వెన్నంటి ఉండి ,సమస్యను పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిట్టెల విజయ్,ప్రధాన కార్యదర్శి మ్యాదర అనిల్ కుమార్,కోశాధికారి మల్యాల వెంకటేష్,గౌరవ అధ్యక్షులుమంచికట్ల కనకయ్య,సలహాదారులుగా బరిగెల సదానందం పెనుకులసురేష్,కార్యవర్గ సభ్యులు:జి డి నాగేష్,వైద్య సారంగపాణి,మెరుగు శ్రీనివాస్,మాడ దివ్యకరన్ రెడ్డిలి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు ,వీడియో గ్రాఫర్లు ,స్టూడియో యజమానులు పాల్గొన్నారు.

## సింగరేణి యువ బలగం నిత్యవసర వస్తువుల పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 24 :** సింగరేణి యువబలగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులను రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో నిరుపేదకు అందజేశారు. జేఎన్టీయూ లో పనిచేస్తున్న బుడిగే రాకేష్ సుష్మ కుమారుడు సురక్ష్ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు మరియు కొంత ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయం , దాత బుడిగే రాకేష్ సుష్మ కు మరియు పేదవారి కోసం కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు మేకల మారుతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి 563 పనులను వెంటనే ప్రారంభించాలి

**-కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి లేఖ రాసిన మాజీ కౌన్సిలర్ జయశ్రీ**



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 24 :** జగిత్యాల– కరీంనగర్ జాతీయ రహదారి 563 పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ జగిత్యాల 35వ వార్డు మాజీ కౌన్సిలర్ హన్మాండ్ల జయశ్రీ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి లేఖ రాశారు.గురువారం ఆమె మాట్లాడుతూ భూసేకరణకు సంబందించి భూములు కోల్పోతున్న రైతుల వివరాలు మరియు వారు కోల్పోతున్న భూమి వివరాలను పొందు పరుస్తూ పత్రికాప్రకటన చేయగా అందులో కొందరు రైతులు అభ్యంతరాలు తెలియచేయగా వాటిని సవరణ చేసి తిరిగి కేంద్ర ప్రభుత్వం మరొక రాజపత్రం నెంబర్.5042 (ఈ) తేది: 27/10/2022 రోజున జారీ చేసి తిరిగి పూర్తి వివరాలతో మళ్ళీ పేపరు ప్రకటన చేయడం జరిగిందన్నారు.ఈ పేపర్ ప్రకటనలో రైతుల వివరాలు మరియు వారు కోల్పోతున్న భూముల వివరాలు పొందుపర్చి ఇవ్వడం జరిగిందని, కాని, ఇప్పటి వరకు దాదాపు 2 సంవత్సరాల 9 నెలలు గడిచిన ఒక్క రైతు వద్ద భూసేకరణ చేయలేదన్నారు. రైతుకు నష్ట పరిహారం కూడ అందించలేక పోయారని,అత్యంత ప్రమాదకర రహదారులలో ఒక్కటి అయిన ఈ రహదారి పైన భూసేకరణ చేయక పోవడం చాల శోచనీయమన్నారు. నరేంద్రమోడీ మూడవ సారి ప్రదాన మంత్రి ఆయిన తరువాత అత్యంత ప్రమాదకర రహదారులను 100 రోజులలో మొదలు పెట్టాలని గుర్తించిన రహదారుల లో 563 రహదారి ఒక్కటి. ప్రధాని మోడీ ప్రమాణ స్వీకారం చేసి దాదాపు 400 రోజులు అయిన ఇప్పటి వరకు భూసేకరణ అనేది ఆరంభమే కాలేదని, ఈ రోడ్డు మీద నిత్యం ఒక యాక్సిడెంట్ తో నెత్తూ రోడుతున్న పట్టించుకోని అధికారుల వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని,ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి పెద్ద దిక్కులను కోల్పోయి,మరి కొన్ని కుటుంబాలలో వికలాంగులుగా మారిన పరిస్థితి అయిన ఇప్పటి వరకు అదికారులు ఈ రోడ్డు విషయం సిరియస్‌గా తీసుకోకపోవడం భాదాకరమన్నారు.తెలంగాణలోని అత్యంత ప్రమాదకర రహదారి అయిన 563ను నిర్మించుకోకపోవడం,ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ సభ్యులు అయిన బండి సంజయ్ దాదాపు 45 కిమీ లు ఆయన పరిదిలో ఉండటం వల్ల వారికి కూడ గతంలో ఈ రోడ్డు గురించి లేఖ రాయడం జరిగిందని, ఇప్పటికైనా దీని పైన దృష్టి వహించి పూర్తి వివరాలు తీసుకుని వెనువెంటనే రోడ్డు నిర్మాణం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రోడ్డుకు సంబందించి ఆర్టీఐ ద్వారా వివరాలు అడిగిన సందర్భంలో కరీంనగర్ జిల్లా ఆర్డీఓ సమాచారాన్ని పంపారన్నారు.కాని జగిత్యాల జిల్లా పరిదిలోని ఆర్డీఓ వివరాలు పంపక పోగా ప్రశ్న రూపంలో ఉందంటూ ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడం అనేది అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని, నితిన్ గడ్కరీ గారు ఇప్పటికైనా జగిత్యాల నుండి కరీంనగర్ వెళ్ళె రహదారి పైన నిత్యం కొన్ని వేల వాహానాలు నడుస్తుంటాయన్నారు. ఈ రోడ్డులో బస్సు పోతే ప్రక్కన ఇంకొక బస్సు ఫ్రీ గా పోలేని పరిస్థితి కావున నిత్యం రద్దీగా ఉండే రహదారి పైన మీరు అయిన దృష్టి పెట్టి ఇక్కడి ప్రజల ప్రాణాలను లెక్కలోకి తీసుకొని వెను వెంటనే భూసేకరణ పూర్తి చేసి రోడ్డు కొరకు టెండర్ పిలుస్తూ మా ప్రజలందరి కల అయిన ఈ రోడ్డును వెంటనే ప్రారంబించాలని కోరారు.

# విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి

**-ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 24 :** రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు నూటికి 25 శాతం ఉచిత నాణ్యమైన విద్యను, బెస్ట్ అవైలేబుల్ స్కూల్ విద్యార్థు లకు ఫీజులు అందించాలని గురువారం ధర్మారం మండల కేంద్రంలోని బుద్ధ ఫంక్షన్ హాల్ కు వచ్చిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమి షన్ చైర్మన్ బక్కివెంకటయ్య ను కోరుతూ దళితసంఘాల నాయ కులు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగాస్పందించినచైర్మన్ పరిశీలిస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగహక్కుల దండోరా రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుశనపల్లి రవి,మాల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షులు దేవి రాజలింగు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లినందయ్య, సుంచుమల్లేశం, వికలాంగుల హక్కుల దండోరా మండల అధ్యక్షుడు గుమ్మడి రమేష్, ఎంఎచ్ది జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాజేష్,రాజు తదీతరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 24 :** ధర్మపురి పట్టణంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు గురువారం స్థానిక వద్ద ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. అంతకుముందు ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కేటీఆర్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఆకుల రాజేష్, నాయకులు సంగీ శేఖర్,చిలువేరి శ్యాం, ఎస్డి ఆసిఫ్ అయ్యోరి వేణు, జెట్టి రాజన్న అనంతు లక్ష్మణ్ వేముల నరేష్, చుక్క రవి, చుక్క భీమ్రాజ్,బాకీ శేఖర్, చీపిరిశెట్టి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పరామర్శ



**చురకలు విలేకరి, రాయికల్, జులై 24 :** రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన ముస్కు రాజమ్మ,జీకూరి లక్ష్మి, కట్కాపూర్ గ్రామానికి చెందిన చింతలపెల్లి అంతమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జీవన్ రెడ్డి గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపిరాజరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్, నాయకులు కొయ్యేడి మహిపాల్,మండ రమేష్, సుధాకర్ రెడ్డి, జక్కుల సాగర్,ఎల్లలా రాజేందర్, ఏలేటి రాజేందర్, కడుక రాజ్, హరీష్, గంగాధర్, తదితరులున్నారు.

## మహిళా సంఘాల సభ్యులకు ఎరువు తయారీపై అవగాహన



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 24 :** కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఒక మార్పు – అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు బయో మైనింగ్, చెత్త వేరు చేయడం, ఎరువుల తయారీ పై గురువారం అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులను కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్‌కు తీసుకెళ్లి, అక్కడ జరుగుతున్న బయో మైనింగ్ విధానం గురించి వివరించారు. ఇంటి నుండి వచ్చే తడి, పొడి, హానికర చెత్తను వేరు చేయకుండా ఇవ్వడం వల్ల జరిగే పరిణామాలను తెలియజేశారు.అనంతరం మహిళా సంఘ సభ్యులు డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడి చెత్తను వేరు చేయడం వల్ల కంపోస్ట్ ఎరువు తయారీకి అనువుగా మారుతుందన్నారు. పొడి చెత్తను కేంద్రంలో వర్గీకరించి రీసైక్లింగ్ కు పంపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ, అకౌంటెంట్ ఆఫీసర్ శివ, ఇన్‌చార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, టీ.ఎం.సి శ్రీరామ్, సీ.ఓ లు సంధ్య, గంగరాణి, మెప్మా సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జులై 24 :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలను మెట్పల్లి పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ శ్రేణులు కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు బోయినిపెల్లి చంద్రశేఖర్రావు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, ఎండపల్లి, జులై 24 :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలను ఎండపల్లి మండల కేంద్రంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సింహాచలం జగన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యవర్గ సభ్యునికి సన్మానం



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 24 :** జగిత్యాల జిల్లా టియుడబ్ల్యుజె (ఐజేయూ) కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన మనోజ్ గౌడ్ను గురువారం గొల్లపల్లి మండల ఫోటో, విడియో అసోసియేషన్ సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రత్నం, ప్రధాన కార్యదర్శి జనార్ధన్, కోశాధికారి గంగాధర్, సహాయ కార్యదర్శి పవన్, సభ్యులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించాలని వినతి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జులై 24 :** మెట్‌పల్లి పట్టణంలోని ఇందిరానగర్, సింగపూర్, చైతన్యనగర్, సాయిరాంకాలనీ, ఏకలవ్య నగర్ కాలనీల్లో గత పది రోజులుగా తాగునీరు రాకపోవడం తో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నాయని, నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం కాలనీవాసులు మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మెట్పల్లి వ్యవసాయ మార్కెట్లో నిర్మించిన వాటర్ ట్యాంక్ పైపుల లీకేజీతో తమ కాలనీలకు నీరు సరఫరా కావడం లేదని, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి కాలనీలకు నీరు సరఫరా అయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, నీరటి రాజేందర్, కురమ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-ఇచ్చిన మాట నిలుపుకున్న మంత్రి అడ్లూరి**
**-జైనాలో ట్రై సైకిళ్ల పంపిణీ**



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 24 :** దివ్యాంగుల అభివృద్ధి,సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ఇటీవల ధర్మపురి మండలం జైన పర్యటనకు వెళ్ళిన సందర్భంగా కోడూరు నరేష్,కోడూరు సుధాకర్ అనే ఇద్దరు వికలాంగులు ట్రైసైకిల్స్ లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని మంత్రి కలిసి వివరించగా వెంటనే స్పందించి జిల్లా అధికారులతో మాట్లాడి రెండు ట్రైసైకిల్స్ ను మంజూరు చేయించారు. ట్రైసైకిల్స్ ను గురువారం అందిస్తానని హామీ ఇవ్వగా, ఇచ్చిన హామీ మేరకు గురువారం జైనలో సుధాకర్,నరేష్ లకు అట్టి ట్రైసైకిల్స్ ను మంత్రి అడ్లూరి అందజేసారు. మంత్రి సహాయాన్ని అందుకున్న నరేష్,సుధాకర్ తోపాటు వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి కి కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వారం రోజుల క్రితం గ్రామ పర్యటనలో నరేష్,సుధాకర్ ట్రై సైకిళ్ల కోసం తనను అభ్యర్థించారని, వెంటనే స్పందించి వారికి అవసరమైన సాయం చేయాలని నిశ్చయించానని, ఇప్పటికే ఇచ్చిన మాట ప్రకారం తానే స్వయంగా వారి నివాసానికి వెళ్లి ట్రై సైకిళ్లను అందజేసినట్లు పేర్కొన్నారు. ఒక్క మాట ఇచ్చి చేతల్లో పెట్టడమే నిజమైన ప్రజాసేవ అని తెలిపారు. నిబంధనల ప్రకారం త్వరలోనే నరేష్,సుధాకర్‌కు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్లో వరద సమస్యకు శాశ్వత పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తాం

**-సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల దృష్టికి తీసుకెళ్తా**
**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జులై 24 :** కరీంనగర్లో భారీ వర్షాలు కురిసి నప్పుడల్లా రోడ్లు,కాలనీలు తరచూ ముంపునకు గురవుతున్నాయనీ శాశ్వతంగా ఈ వరద సమస్య పరిష్కా రానికి ఒక మార్గాన్ని అన్వేషిస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.కరీంనగర్ నగర ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దనీ,కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.గురువారం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వర్షం.. వరద ఉధృతి వల్ల ముంపునకు గురైన ప్రాంతాలను వెలిచాల రాజేందర్‌రావు పరిశీలించారు. సుభాష్ నగర్,వావిలాలపల్లి, ఆదర్శ నగర్, మంచిర్యాల చౌరస్తా, కమాన్ ప్రాంతం, లక్ష్మీ నగర్, గాయత్రి నగర్, శర్మ నగర్లో మాజీ కార్పొరేటర్లు గంట కళ్యాణి శ్రీనివాసు, మెండి చంద్రశేఖర్ శ్రీలత, కట్ల సతీష్ తో కలిసి పరిస్థితిని పర్యవేక్షించారు.ఆయా ప్రాంతాలను మొత్తం కలియతిరిగి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ముంపు ప్రాంతాల ప్రజలతో రాజేందర్ రావు మాట్లాడారు.వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఇళ్లలోకి నీరు రావడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఇబ్బందులను గమనించి రాజేందర్ రావు కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ తో ఫోన్లో మాట్లాడారు. బాధిత కుటుంబాలకు తక్షణమే నిత్యవసర సరుకులు అందించాలని సూచించారు.వారు ఎలాంటి ఇబ్బం దులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలనీ, తగిన వసతులు కల్పించాలని పేర్కొన్నారు.అలాగే నగరంలో వరద ఉధృతి నివారణకు మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆయా కాలనీల్లో పరిస్థితిని సమీక్షిస్తున్న మున్సిపల్ అధికారులకు రాజేందర్ రావు తగిన సూచనలు చేశారు. కరీంనగర్లో భారీ వర్షాలు కురిసిన ప్రతిసారి వరద సమస్య ఒక ప్రహసనం గా మారిందని,దీనికి ఒక శాశ్వత పరిష్కారం మార్గాన్ని త్వరలోనే కనుక్కుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి దీన్ని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెడతానని రాజేందర్ రావు పేర్కొన్నారు.నగర ప్రజలు ఎలాం టి ఆందోళన చెందవద్దనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందనీ, అన్ని రకాలుగా ఆదుకుంటుందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే డ్రైనేజ్ సిస్టం పూర్తిగా అధ్వానంగా మారిందని రాజేందర్‌రావ్ ఆరోపించారు.బీఆర్ఎస్ పాలకుల అవినీతి..నిర్లక్ష్యంవల్ల రోడ్లు,, కాలనీలు ముంపునకు గురవుతున్నా యనీ,ఈ దుస్థితి రావడానికి వారే కారణమని మండిపడ్డారు.వరద ఉధృతి వల్ల వర్షపు నీరు ఏలాంటి ఆటంకం లేకుండా ఎక్కడ నిల్వకుండా సాఫీగా వెళ్లిపోయేలా ఒక పరిష్కార మార్గాన్ని తప్పకుండా అన్వేషిస్తామనీ,ఈ సమస్య కు ముగింపు పలుకుతామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవు తుందని రాజేంద్రరావు స్పష్టం చేశారు. నగర ప్రజలు ఎక్కడా ఎలాంటి సమస్య వచ్చినా మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు, దృష్టికి తీసుకురావాలని, తమ దృష్టికి సైతం తీసుకురావచ్చని సూచించారు.ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉంటామని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసే బాధ్యత తాము తీసుకుంటామని రాజేందర్ రావు తెలిపారు. కాలనీలో రోడ్లపై నీరు నిలవకుండా మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు.కాలనీలు, రోడ్లపై మురికి గుంతలు,మ్యాన్ హెూల్స్ ఉన్న దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనీ, రాత్రివేళలో తగిన జాగ్రత్తలు తీసుకునే లా అవగాహన కల్పించాలని పేర్కొన్నా రు. విద్యుత్ అంతరాయం కలుగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రాత్రివేళ విధి దీపాలు వెలిగేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అంతరా యం కలగకుండా చూసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ నాయకులు.. పార్టీ శ్రేణులు వరద బాధితులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించాలని పిలుపునిచ్చారు. ఏ ఆపద వచ్చినా ముందుకు వచ్చి తగిన సహాయమందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కోటగిరి భూమా గౌడ్, కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు గుమ్మడి రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వెల్లటూర్‌లో ఘనంగా కెటిఆర్ జన్మదినం



**చురకలు, విలేఖరి, వెల్లటూర్, జులై 24 :** జగిత్యాల జిల్లా వెల్లటూర్ మండల కేంద్రంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వ కుంట్ల తారక రామారావు జన్మదినాన్ని వెల్లటూర్ మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గురువా రం అంబేద్కర్ కూడలి వద్ద కేకు కత్తిరించి స్వీట్లు,పండ్లు పంపిణి చేసిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడు తూ రాష్ట్రమంత్రిగా ఐటి రంగంలో తెలం గాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో నిలిపేందుకుకృషిచేసిన నాయకుడిగా కెటిఆర్ ను కొని యాడారు.రాబోయే రోజుల్లో ఆయన రాష్ట్రంలో ఉన్నత పదవులు అలకరించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్య క్షులు చల్లూరి రాంచంద్రం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,మండల ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,కొప్పుల సురేష్, కనపర్తి సుధాకర్ రావు,సంకోజు తిరు మల్,సునీల్,శంకరయ్య,రాజయ్య, నర్సయ్య,కోటయ్యతదితరు పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా
# రైతులకు బ్యాంకులు రుణాలివ్వాలి

**-జిల్లా కలెక్టర్‌కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, జులై 24 :** జగిత్యాల జిల్లాలోనీ రైతులకు రుణలిచ్చేందుకు బ్యాంకులు వివిధ రకాల ఆంక్షలు విధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కలెక్టర్ జోక్యం చేసుకుని రైతులకు రుణాళిచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి సూచించారు. గురువారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు జీవన్ రెడ్డి లేఖ రాశారు.రాష్ట్రంలో రైతుల భూములకు సంబందించిన పట్టాదారు పాసుబుక్కులు తనాఖ పెట్టుకోకుండానే బ్యాంకులు పంట రుణాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలున్నప్పటికి జగిత్యాల జిల్లాలో బ్యాంకులు రైతులకు తనాఖ లేకుండా రుణాలు ఇవ్వడంలేదని వాపోయారు. పట్టాదారు పాస్ బుక్కులు జారీ చేయబడినటువంటి అసైండ్ భూములకు సైతం పంట రుణాళివ్వాలన్నారు.పట్టాదారు పాస్ బుక్కులు బ్యాంకులో డిపాజిట్ లేకుండా, అలాగే పాస్ బుక్కులు కలిగిన ఆసైన్ భూములకు సంబందించిన రైతులకు పంట రుణలిచ్చేవిధంగా జిల్లా కలెక్టర్ లీడ్ బ్యాంక్ అధికారులు, వివిధ బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని జీవన్ రెడ్డి కలెక్టర్ సూచించారు.

## ధర్మపురి పోలీస్ సర్కిల్ స్థాయి
# వాలీబాల్ విజేతగా వెల్లటూర్



**-రన్నర్‌గా గొల్లపల్లి**
**-బహుమతి ప్రధానం చేసిన సిఐ రాంనర్సింహ రెడ్డి**

**చురకలు విలేఖరి,వెల్లటూర్, జులై 24 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి పోలీస్ సర్కిల్ పరిధిలోనిర్వహించిన వాలిబాల్ పోటిల్లో వెల్లటూర్ జట్టు విజేతగానిలువగా,రన్నర్‌గా గొల్లపల్లి జట్టు నిలిచింది.సర్కిల్‌లోని పోలీస్ స్టేషన్ స్థాయిలో జరిగిన వాలిబాల్ టోర్నిలో గెలుపొందిన వెల్లటూర్, గొల్లపల్లి జట్లు వెల్లటూర్ జిల్లాపరిషత్ హై స్కూల్ గ్రౌండ్‌లో సర్కిల్ స్థాయిలో తలపడ్డాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి హాజరై విజేతలకు నగదు బహుమతి తోపాటు,ట్రోఫీలను ప్రధానం చేశారు. సీఐ మాట్లాడుతూయువత మేలుకో గంజాయి మానుకో నినాదంతో మాదకద్రవ్యాల నిర్మూలనే ధ్యేయంగా పోలీస్ శాఖ ఈ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. యువతను చెడు ఆలోచనల నుంచి దృష్టి మళ్లించడానికి క్రీడలు ఉపయో గపడతాయని అభిప్రాయపడ్డా రు.క్రీడలు శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, లేనిచో ఇబ్బందులు తప్పవని హితవు పలికారు.వెల్లటూర్ ఎస్సై ఉమాసాగర్ వెల్లటూర్ వాలీబాల్ క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. కార్యక్రమంలో ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్,జడ్పీ హైస్కూ ల్ ప్రధానోపాధ్యాయులు సి ఎచ్ నందయ్య, ఇంచార్జ్ కొండల్ రెడ్డి పద్మలతా మేడం, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ బుచ్చిరెడ్డి, తాజుద్దీన్, క్రీడాకారులు కాంపల్లి సతీష్, మూగల సంతోష్, నక్క సురేష్, మేకల వికాస్, మూగల రాజశేఖర్,పాల్గొన్నారు.

